మృత్తికలు

1. ఒండ్రు మృత్తికల్లో __, __ సమృద్ధిగా ఉంటాయి.
2. భారతదేశంలో ఉష్ణ మండల చెర్నోజెమ్‌లను _____ మృత్తికలుగా పిలుస్తారు.
3. _____ మృత్తికల్లో బంక మన్ను ఎక్కువగా ఉండి, తేమను నిల్వ ఉంచే శక్తి ఉంటుంది.
4. _____ పదార్థం నిక్షాళనం వల్ల లాటరైట్ మృత్తికల లక్షణం పొందుతుంది.
5. సాధారణంగా పరిణతి పొందని మృత్తికలు ఎక్కువగా ఉండే ప్రాంతం_____.
6. _____ శిలలు శిథిలమై ఎర్ర మృత్తికలు ఏర్పడతాయి.
7. మెత్తని రేణుయుత అవక్షేపాలు నిక్షేపించటం వల్ల _____ మృత్తికలు ఏర్పడతాయి.
8. భారతదేశంలో క్రమక్షయ ప్రక్రియ ద్వారా ఏటా సగటున ప్రతి హెక్టారుకి కొట్టుకుపోయే మృత్తికల పొరలు _____ టన్నులు.
9. చంబల్‌నదీ ప్రాంతంలో _____ రకం మృత్తికా క్రమక్షయం ఎక్కువ.
10. దేశ వ్యవసాయ సంపదలో అధిక భాగం _____ మృత్తికలు వల్లే లభిస్తోంది.
11. భారత్‌లో ఎక్కువ భాగంలో ఉన్న మృత్తికలు ___
12. మృత్తికా క్రమక్షయం అంటే _____.
13. పట క్రమక్షయం అంటే _____.

జవాబులు

1.. సున్నం, పొటాష్; 2. నల్లరేగడి; 3. నల్లరేగడి; 4. సిలికా; 5.పర్వత ప్రాంతం; 6. స్ఫటికాకార రూపాంతర; 7. ఒండ్రు; 8. 16.4; 9. అవనాళిక; 10. ఒండ్రు; 11. ఎర్ర మృత్తికలు; 12. సహజ కారణాల వల్ల మృత్తికల పైపొర కొట్టుకుపోవడం; 13. మృత్తిక తొడుగు పొరలుగా కొట్టుకొని పోవడం.

ముఖ్య ప్రశ్నలు

4-మార్కులు

1. మృత్తికా క్రమక్షయం అంటే ఏమిటి? మృత్తికా క్రమక్షయ కారకాలేవి?

2-మార్కులు

1. ఒండ్రు మృత్తికల లక్షణాలేంటి?
2. ముఖ్య మృత్తికా సంరక్షణ పద్ధతులను తెలపండి?

1-మార్కు

1. పట క్రమక్షయం అంటే ఏమిటి?
2. భంగర్ అంటే ఏమిటి?